సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు శశాంక, నారాయణరెడ్డి

రేపటి నుంచి

ఎన్నికల అధికారులకు శిక్షణ

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు శశాంక, నారాయణరెడ్డి

షాబాద్/వికారాబాద్, మార్చి 30 : పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధు లు, పోలింగ్ రోజు అత్యవసర సేవల విధు లు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌక ర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. శనివా రం ఆయన ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీ క్షించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలె ట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగిం చుకునే అవకాశం కల్పించాలని, అందు కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల న్నారు. పోలింగ్ రోజు జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయీ కోడ్, హోదా, మొబైల్ నంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెం ట్ వివరాలు, ఓటరు జాబితాలో పార్ట్ & సీరియల్ నంబర్, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ మొదలగు వివరాలు రూ పొందిం చాలని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగు లకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అం దేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించే సమయంలో అవసరం మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం-12 అందజేసి ఉద్యో గి ఆప్షన్ తీసుకోవాలన్నారు. ఉద్యోగుల నుంచి ఫారం-12 తీసుకొని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నిం గ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుం దని, ఫారం-7ఏను సీఈవో కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్నింగ్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్లను ప్రింట్ చేయాలన్నారు. 85 ఏండ్లు పైబడిన వారికి ఇం టి వద్దనే ఓటు హక్కు వినియోగించు కునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పిం చిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, వికారాబాద్ కలెక్టర్ నారా యణరెడ్డి సం బంధిత ఏఆర్‌వోలు, నోడల్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు విని యోగించుకునే అవకాశం కల్పించాల న్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరా లను ఆన్ లైన్‌లో ఎంట్రీ చేయాలన్నారు. ఏప్రిల్ 1, 2 తేదీల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు.. 2, 3, 4 తేదీ ల్లో పీవో, ఏపీవోలకు శిక్షణ ఉంటుందన్నా రు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాల న్నారు. మాక్‌పోలింగ్ నిర్వహ ణ, ఈవీఎం లను ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికా రుల విధులు, బాధ్యతలను ప్రీపోల్ పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులను వివరించి చెప్పాలన్నారు. సమావేశాల్లో రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, వికారాబాద్ అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యానాయక్, వివిధ విభాగాల అధి కారులు, ఎన్నికల అధికారులు పాల్గొ న్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

వికారాబాద్, మార్చి 30 : జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశిం చారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోర్‌వెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేప ట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కార ణాలతో నిలిచిపోతే.. ప్రత్యామ్నాయంగా తాగునీటిని అందించేందుకు ముంద స్తు చర్యలు తీసుకోవాల న్నారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివ రకు ఎన్ని బోర్‌వెల్స్, చేతిపంపులకు మరమ్మతులు చేశారు.. ఇంకా చేయాల్సిన ఎన్ని ఉన్నా యో ఆరా తీశారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారిణి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, మున్సిపల్ కమిష నర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యతోనే గుర్తింపు

- వికారాబాద్ డీఈవో రేణుకాదేవి
- ఉద్యోగవిరమణ పొందిన ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం

పర్సాపూర్‌లో ప్రధానోపాధ్యాయుడి సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో రేణుకాదేవి

కొడంగల్, మార్చి 30 : ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభి స్తుందని వికారాబాద్ డీఈవో రేణుకాదేవి అన్నారు. శనివారం మండలంలోని పర్సాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఆశప్ప ఉద్యోగవిరమణను పురస్కరిం చుకొని నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని.. సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. విద్యార్థులు ఉత్తమ విద్యతోపాటు, ఉత్తమ స్థానంలో ఉన్న ప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపుతోపాటు సం తృప్తి ఉంటుందన్నారు. అదేవిధంగా దౌల్తాబా ద్ మండలంలోని గోకాఫస్‌వాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజ య్‌కుమార్ ఉద్యోగవిమరణను పురస్కరించు కొని ఆయన్ను డీఈవోతోపాటు పలువురు ఘ నంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ఎండీ షఫి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని శ్యామలమ్మ, రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యుడు పవన్‌కుమార్, జిల్లాల అసోసియేషన్ అధ్యక్షు లు విష్ణుకుమార్, కరుణాకర్, దౌల్తాబాద్ ఎం పీపీ విజయ్‌కుమార్, జడ్పీటీసీ మహిపాల్, మాజీ జడ్పీటీసీ మెహన్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, కూర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పర్సాపూ ర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఆశప్ప ఉద్యోగవిరమణ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం లో ఉపాధ్యాయుల ప్రధాన సమస్య 317 సీపీ ఎస్ విధానం రద్దు, సీనియర్ ఉపాధ్యాయు లకు టెట్ మినహాయింపు వంటి సమస్యలపై ఎస్టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేయయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఆర్.ఎస్.పీ సపోర్టర్స్ మీట్ ఆఫ్ ఆర్గనైజర్ శ్రీధర్ గోవింద్

ఆర్.ఎస్.పీ సపోర్టర్స్ మీట్ ఆఫ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీధర్ గోవింద్

ఆమనగల్లు(మాడ్గుల), మార్చి 30 : బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే నాగర్క ర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాభివృద్ధి సాధ్య మని ఆర్.ఎస్.పీ సపోర్టర్స్ మీట్ ఆఫ్ ఆర్గనైజర్ శ్రీధర్ గోవింద్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని నాగిళ్ల గ్రామంలో ఆర్.ఎస్.పీ సపోర్టర్స్ మీట్ ఆఫ్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కం టే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం అభివృద్ధి చెందుతుందని.. అందువల్ల అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలక తీతంగా అండగా ఉండి గెలిపించాలన్నారు. ఆయన విద్యావంతుడని.. ఏ సమస్యవచ్చినా ముందుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగిళ్ల గ్రామ నాయకులు రమేశ్, నర్సింహ, జంగయ్య, గిరి, వరుణ్, శివరాజ్, జగదీశ్, శ్రీకాంత్, సిద్ధు, కిరణ్, మల్లేశ్, సుశాంత్ తదిత రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత..

మాడ్గుల మండలంలోని అప్పారెడ్డి గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె కాలి పోయిన బాధితుడి కొమ్ము మహేందర్‌ను శనివారం శ్రీధర్ గోవింద్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా అతడి కుటుంబానికి క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేక రించిన రూ.16 వేలను అందజేశారు. కార్యక్ర మంలో వెంకటేశ్, శ్రీను, సంజీవ, జనార్దన్, శివరాజ్, పాల్గొన్నారు

11 ఏండ్ల బాలుడి హత్య కేసులో

నిందితుడికి జీవితఖైదు

కొడంగల్/వికారాబాద్, మార్చి 30 : బాలు డిని కిడ్నాప్ చేసి హత్య చేసిన ఘటనలో నిందితుడికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి జీవిత ఖైదు విధించినట్లు వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మిరిబౌలి ప్రాంతంలో 29. 10. 2022న ఫెరోజ్‌ఖాన్ తన తమ్ముడి కొడుకు రజాఖాన్ (11) కనిపించడంలేదని స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేయగా.. అప్పటి ఎస్ఐ రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పట్టణానికి చెందిన అజ య్ రజాఖాన్‌ను అపహరించి.. హత్య చేసి సూట్‌కేస్‌లో తీసుకెళ్లి పట్టణ శివారులోని ముళ్లపొదల్లో పడేశాడు. దర్యాప్తు అనంతరం కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ అధికారులు కోర్టుకు సమర్పించగా వాదోప వాదాల అనంతరం డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి సుదర్శన్ శనివారం నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు చెప్పారు. ఈ కేసులో నిం దితుడికి శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు నారాయణగౌడ్, రవికుమార్, అప్పటి కొడంగల్ ఎస్ఐ రవి, సీఐ శంకర్, ప్రస్తుత కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ప్రస్తుత కొడంగల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి, కోర్టు లైజానింగ్ అధికారి వీరన్న, కోర్టు డ్యూటీ అధికారులు శేఖర్, సురేశ్‌గౌడ్‌లను ఎస్పీ కోటిరెడ్డి ప్రత్యే కంగా అభినందించారు.

అక్రమ వెంచర్‌లో

పనులు అడ్డగింత

- ప్రభుత్వ భూమి నుంచి రోడ్డు నిర్మాణం
- నోటీసులు జారీ చేసిన పంచాయతీ రాజ్ అధికారులు

ప్రభుత్వ భూమి నుంచి వేస్తున్న రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

సిటీబ్యూరో, మార్చి 30 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా వెంచ ర్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమి నుంచి రోడ్డు వేస్తున్న పను లను రంగారెడ్డి జిల్లా అధికారులు అడ్డుకున్నారు. మొయినాబాద్ మండల పరిధి లోని కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధి పూర్తిగా జీవో 111 పరిధిలో ఉంది. ఇక్కడ అధికారికంగా వెంచర్లను ఏర్పాటు చేయడానికి వీలులేదు. అయినా గ్రామ శివారులో ఎలగెన్స్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ నిర్వాహకులు వెంచర్ అభివృద్ధి పనులు చేపట్టారు. అంతటితో ఆగకుండా ఈ వెంచర్ కోసం ప్రభుత్వ భూమి అయిన సర్వే నంబర్ 510లో రోడ్డును వేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తహసీ ల్దార్ కె.గౌతమ్‌కుమార్, కనకమామిడి ప్రత్యే కాధికారిణి లక్ష్మి, ఇరిగేషన్ శాఖ ఏఈ ప్రియాంక, మండల ఆర్ఐ చంద్రమోహన్, మండల సర్వేయర్ రవీందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి సుదర్శన్ వెంచర్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా వేస్తున్న రోడ్డును, విద్యుత్తు స్తంభాలను తొలగించారు. సర్వే నంబర్ 510లో సుమారు 3 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన రోడ్డును మూసివేసి, అక్కడ ప్రభుత్వ భూమి అని ఉన్న బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు. వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకు లకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ, చిత్రంలో సబితారెడ్డి, జ్ఞానేశ్వర్

కాసాని..బీసీ గొంతుక

పార్లమెంటుకు పంపుదాం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మియాపూర్ , మార్చి 30: తొలి సీఎం కేసీఆర్ పాలనలో విశేష ప్రగతితో నియోజకవర్గా లన్నీ పురోగతిని సాధించాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలను ఏమాత్రం అమలు చేయడం లేదని, కేవలం బీఆర్ఎస్‌ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నదన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం శనివారం మియాపూర్‌లో ఎమ్మెల్యే అరె కపూడి గాంధీ ఆధ్వర్యంలో జరిగింది. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడని.. బీసీ గొంతుకను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసారన్నారు. ఎమ్మె ల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ గడ చిన రెండు పర్యాయాలు చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగిరిందని, ప్రజల మద్దతుతో హ్యాట్రి క్‌ను సాధించి తీరుతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరఘునాథ్‌రెడ్డి, రోజాదేవిరంగారావు, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, పార్టీ నేత మొవ్వ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 30: టెట్ పరీక్షా ఫీజును తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన లైబ్రరీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ, బీఆ ర్ఎస్ ప్రభుత్వంలో టెట్ పరీక్ష ఒక్కో పేపర్‌కు ఫీజు రూ.200 మాత్రమే ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుత, కాంగ్రెస్ పార్టీ ఒక్కో పేపర్‌కు ఫీజును రూ.1000లకు పెంచిందని మండిప డ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పోటీ పరీక్షల ఫీజుల భారం నిరుద్యోగులపై పడ నీయబోమని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

వెయిటింగ్ హాల్, వాటర్ ఫిల్టర్ ప్రారంభం

రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేసినట్లు రంగారెడ్డి జిల్లా ఉప రవాణాశాఖ కమి షనర్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన తుర్కయాం జాల్ ము న్సిపాలిటీ పరిధిలోని ఆర్టీవో కార్యాలయంలో ప్రజలు, వాహనదారుల సౌకర్యార్థం నిర్మించిన వెయిటింగ్ హాల్, వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టీఏ సుభా శ్‌చంద్రారెడ్డి, ఎంవీఐలు, దాతలు పాల్గొన్నారు.

-తుర్కయాంజాల్, మార్చి 30

మనీ సర్క్యులేషన్ స్కీమ్ కేసులో

ప్రధాన నిందితుడి అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న నార్సింగి ఏసీపీ రమణగౌడ్

మణికొండ, మార్చి 30: మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో మోసపోయి తన ముగ్గురు కొడుకులతోపాటు ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడైన తిరుపతిరావును విజయ నగరం జిల్లాలో జ్యుడీషియల్ కస్టడీకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నార్సింగి ఏసీపీ రమణగౌడ్, మోకిల ఇన్‌స్పెక్టర్ వీరబాబు శనివారం నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశా న్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తిరుపతిరావు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో యూట్యూబ్‌లో పీపుల్స్ ఫౌండేషన్ అనే మనీ సర్క్యు లేషన్ స్కీమ్‌ను చూసి ఆశ పెంచుకున్నాడు. 2022లో తన తండ్రి జీఎన్ఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌ను క్రియేట్ చేశాడన్నారు. అప్పటి నుంచి మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాడని చెప్పారు. డిసెంబర్ 2022లో మృతుడు నీరటి రవికి జీఎస్ఎన్ ఫౌండేషన్ గురించి చెప్పి స్కీమ్‌లో చేర్పించాడు. రవి నుంచి రూ.500 చొప్పున నిందితుడు జి.తిరుపతిరావు సుమారు రూ.13 లక్షలు వసూలు చేశాడన్నారు. కాగా మృతుడు రవి ఇదే స్కీమ్‌ను ఆసరాగా చూపి స్థానికుల నుంచి దాదాపు 2 నుంచి 3 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. కాగా ఈ స్కీమ్‌కు కేవలం రూ. 13లక్షలే ఇవ్వగా మిగతా డబ్బు తన సొంత అవసరా లకు వెచ్చించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

మాదాపూర్, మార్చి 30: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండా లని స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశోక్ నేత అన్నారు. హఫీజ్‌పేట్ హుడా కాలనీలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్, హోప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశోక్ నేత విచ్చేసి హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌తో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి కాల నీకి చెందిన వికలాంగుడు వెంకటయ్యకు వీల్ చైర్ కొనుగోలు చేసేందుకు రూ 20 వేల చెక్కును స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశోక్ నేత చేతుల మీదుగా ఆయన అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ అధ్యక్షుడు తోపు గుండ మహిపాల్‌రెడ్డి, ట్రెజరర్ ప్రవీణ్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

పుట్టెడు దుఃఖంలోనూ

పరీక్ష రాసి..

విద్యార్థిని సోనీ

మర్పల్లి, మార్చి 30 : మండలం లోని పట్లూర్‌తండాకు చెందిన విద్యార్థిని సోనీ తండ్రి మరణిం చినా పదోతరగతి ఆఖరి పరీక్షకు హాజరైంది.. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల హాస్టల్‌లో ఉంటూ చదువుతున్న సోనీకి తండ్రి మేఘనాథ్ అనారోగ్యంతో పట్లూరితండాలో శని వారం ఉదయం మరణించినట్లు బంధువుల తెలిసింది. తండ్రిని కోల్పోయిన సోనీ పుట్టెడు దుః ఖంలోనూ బాధను దిగమింగి ఉపాధ్యాయురాలు, తోటి విద్యార్థులు మనోధైర్యం నింపడంతో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదోతరగతి పరీక్షా కేంద్రానికి హాజరై పరీక్ష రాసింది.. అనంతరం మధ్యాహ్నం ఇంటికెళ్లి తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నది.

మానవ జీవితంపైన 'ఏఐ' ప్రభావం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 30 : మానవ జీవితంలో ప్రతి అంశం పైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రభావం ఉంటుందని తెలంగాణ అడిషనల్ డీజీపీ షిఖాగోయల్ అన్నారు. శనివారం వర్సిటీ ఆడిటోరియంలో ఏఐ, మిషన్ లర్నింగ్(ఎంఎల్)లపై ఏఐ డేస్-2024 అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ అడిషనల్ డీజీపీ షిఖాగోయల్, పద్మభూషణ్ వీఎస్.రామచంద్రన్, మొబైల్ పేమెంట్స్ ఫోరం ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ గౌరవ్ రైనా, ఒజేనెటల్ ఫౌండర్ సీఈవో చైతన్య, టెక్ మహేంద్ర వీపీ నాగ్‌మల్లాది, స్వేచ్ఛా ఫౌండే షన్ వ్యవస్థాపకుడు కిరణ్‌చంద్ర, ఫేజ్‌బుక్ ఇండియా డైరెక్టర్ సునీల్ అబ్రహమ్, టెక్ వేదిక ఫౌండర్ సీఈవో సాయి హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో భారతదేశం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్‌లకు రాజ ధానిగా మారుతుందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో భవి ష్యత్‌లో విద్య, పోలీస్, శాస్త్రసాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయన్నారు. ఏఐతో లక్షలాది ఉద్యోగాలు కోల్పో తామని భావించడం సరికాదని, అదే సమాజానికి ఉపయోగప డుతుందన్నారు. సదస్సులో తెలుగు ఏఐను ప్రారంభించి రైతు లకు, వైద్యులకు, పారిశుధ్య కార్మికులు, ఇతరులకు ఉపయోగ పడే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పలు సంస్థల ప్రత నిధులు, విద్యార్థులున్నారు.

పాఠశాలలకు

నిర్వహణ నిధులు

- వివిధ గ్రాంట్ల ద్వారా రూ.5.10 కోట్లు విడుదల
- వినియోగానికి నేడే చివరి రోజు
- ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

చెట్టుపల్లితండా ప్రాథమిక పాఠశాల

బొంరాస్‌పేట, మార్చి 30 : ప్రభుత్వ పాఠశాలల నిర్వహ ణకు రెండో విడుత నిధులు విడుదలయ్యాయి. ఏటా విద్యాసంవత్సరంలో స్కూళ్ల నిర్వహణకు ప్రభుత్వం రెండు విడుతల్లో నిధులను విడుదల చేస్తుంది. 50 శాతం నిధు లను విద్యా సంవత్సరం ప్రారంభంలో, మిగతావి అకాడ మిక్ ఇయర్ చివరలో కేటా యిస్తుంది. అయితే.. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి విడుతలో 50శాతం నిధులను గతేడాది జూలైలో ప్రభుత్వం విడుదల చేయగా మిగతా 50 శాతం నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వహణ నిధులతోపాటు మండల విద్యావనరుల కేంద్రాలు, క్లస్టర్ పాఠశాల సముదాయాలకు కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. ఎస్ఎంసీ చైర్మన్ల స్థానంలో హెచ్‌ఎంతో పాటు పాఠశాలలోని సీనియర్ టీచర్‌కు జాయింట్ చెక్ పవర్ కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక సంవత్సరం ఆదివారంతో ముగియనుండ డంతో హెచ్‌ఎంలు ఈ నిధులను డ్రా చేసుకుంటున్నారు.

-వికారాబాద్ జిల్లాకు రూ.5.10 కోట్లు విడుదల

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు విద్యార్థుల సంఖ్య ఆధా రంగా ఏటా రెండు విడుతలుగా ప్రభుత్వం నిధులను కేటా యిస్తుంది. విద్యార్థుల సంఖ్య 1-30 వరకు ఉంటే రూ.10 వేలు, 31-100లోపు ఉంటే రూ.25 వేలు, 101-250 వరకు ఉంటే రూ.50 వేలు, 251-1000 వరకు ఉంటే రూ.75 వేలు చొప్పున సంవత్సరానికి మంజూరు చేస్తుం ది. రెండోవిడుతలో వికారాబాద్ జిల్లాకు రూ.5.10 కోట్లు నిధులు విడుదలయ్యాయి. జిల్లాలోని 1035 పాఠశాల లకు నిర్వహణ, క్రీడలకు కలిపి రూ. 4,72,81000, 18 ఎంఆర్‌సీలకు రూ. 18,83000లు, 64 సీఆర్‌సీలకు 18,56,000 ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను పాఠశాల విద్యుత్తు బిల్లులు, తాగునీరు, పాఠశాలల్లో చిన్న, చిన్న మరమ్మతులకు, చాక్‌పీస్‌లు, రిజిస్టర్లు, ఇతర రికా ర్డుల కొనుగోలుకు, జాతీయ పండుగల నిర్వహణకు విని యోగించాలి. ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ప్రభుత్వం నిధులను విడుదల చేయడంపై హెచ్‌ఎంలు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా ఆదివారం సెలవు రోజైనా బ్యాంకులు పని చేస్తాయని ప్రకటించడంతో నిధులను డ్రా చేసుకునేం దుకు కొంత వెసులుబాటు కలిగింది.